సుబ్బారావు అంతిమయాత్రలో ఎర్రబెల్లి, చల్లా

అంతిమయాత్రలో మాజీ మంత్రి ఎర్రబెల్లి, మాజీ ఎమ్మెల్యే చల్లా

సంగెం, జూలై 17: బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, వరంగల్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు తండ్రి నిమ్మగడ్డ సుబ్బారావు మండలంలోని గుంటూరుపల్లిలో అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతిచెందారు. బుధవారం గ్రామంలో జరిగిన అంత్యక్రియలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాజరయ్యారు. సుబ్బారావు మృతదేహాన్ని సందర్శించి పార్థివదేహంపై పూలమాలలు ఉంచి నివాళులర్పించారు. నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావును వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు.

సందర్శించిన పలువురు ప్రముఖులు

నిమ్మగడ్డ సుబ్బారావు మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రముఖులు మంగళవారం రాత్రి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు ఉంచి నివాళులర్పించారు. నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావును పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, నాగర్ల వెంకటేశ్వర్‌రావు, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, సంగెం మండల నాయకులు హాజరయ్యారు.

'పేద ప్రజలకు నోటీసులు తగదు'

గిర్మాజీపేట, జూలై 17: నగరంలోని 28వ డివిజన్ పలుకాలనీల ప్రజలకు నోటీసులు పంపడం ప్రభుత్వానికి తగదని కార్పొరేటర్ గందె కల్పన అన్నారు. బుధవారం పిన్నవారివీధిలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 1997లో భద్రకాళీ చెరువు ఆయకట్టులో ఉన్న వ్యవసాయదారులకు నాటి ప్రభుత్వం అధికారులు నిర్ణయించిన మేరకు డబ్బులు చెల్లించిందని, అలాగే ప్రస్తుతం ఉన్న భద్రకాళీ బండ్‌ను నిర్మించారని తెలిపారు. పేదలకు నాటి ఎన్‌టీఆర్ టీడీపీ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు పట్టాలు ఇచ్చిందని గుర్తుచేశారు. అందుకే ఆ కాలనీకి ఎన్‌టీఆర్‌నగర్ అని పేరు పెట్టారని తెలిపారు. సంతోషిమాత, బృందావన, సాయినగర్, దుర్గాదేవి, భద్రకాళీకాలనీ, ఎస్సీ కాలనీల్లో కొందరు చుట్టుపక్కల గ్రామాల్లో వారి ఆస్తులను అమ్ముకొని ఇక్కడికి వచ్చి జాగ తీసుకొని జీవిస్తున్నారని తెలిపారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎఫ్‌టీఎల్ సమస్యలు ఉన్నాయని నోటీసులు ఇవ్వడం శోచనీయమన్నారు. డివిజన్ బీజేపీ నాయకులు గందె నవీన్, డివిజన్ అధ్యక్షులు సుమన్, కొత్త పల్లి రాజేశ్, లోకేశ్, పవన్ పాల్గొన్నారు.

గుర్తుతెలియని మహిళ మృతి

కాశీబుగ్గ, జూలై 17: గ్రేటర్ వరంగల్‌లోని రంగంపేటలో మధ్యాహ్నం అద్దె ఇంట్లో ఓ మహిళ మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. హనుమకొండ జిల్లా వేలేరు గ్రామానికి చెందిన సీతా పద్మావతి రంగంపేటలోని ఓ ఇంట్లో అద్దెకు నివసిస్తోంది. బుధవారం ఇంట్లో మృతిచెందింది. సంబంధీకులు ఎవరైనా ఉంటే 8712635005కు సంప్రదించాలని సీఐ తుమ్మ గోపి తెలిపారు.

కలిమాబాద్‌లో బోనాలతో వరుసగా వెళ్తున్న మహిళలు

బీరన్నకు బోనాలు

- డోలుచప్పళ్లు.. ఆకట్టుకున్న విన్యాసాలు
- వైభవంగా బోనాల పండుగ
- బోనమెత్తిన మంత్రి కొండా సురేఖ, మేయర్ సుధారాణి, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

కరీమాబాద్/కాశీబుగ్గ, జూలై 17: దారి పొడవునా బోనాలు.. డోలు చప్పుళ్లు.. విన్యాసాలు.. గావు పట్టడం చూసేందుకు తరలివచ్చిన జనసందోహం.. మొత్తంగా బీరన్న బోనాల పండుగ కనుల పండువగా సాగింది. తొలి ఏకాదశి సందర్భంగా బుధవారం కురుమ కుల స్తులు బీరన్నస్వామి బోనాలు ఘనంగా నిర్వహించారు. తమ ఆరాధ్య దైవం, బండారి దేవుడు బీరన్నకు భక్తిశ్రద్ధలతో బోనాలు చేశారు. ఉర్సు, కరీమాబాద్, రంగశాయిపేట ప్రాంతాల్లో బోనాల పండుగ వైభవోపేతంగా సాగింది. ఉదయం నుంచే ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం బోనాలతో ఆలయాలకు వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణశాఖ మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ బోనమెత్తారు. కార్పొరేటర్లు పల్లం పద్మ, గుండు చందన, మాజీ కార్పొరేటర్లు మేడిది రజిత, కేడల పద్మ, నాగపురి కల్పన, బత్తిని వసుంధర, కత్తెరశాల కుమారస్వామి, బాసాని శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఓ సిటీలో..

నగరంలోని ఓ సిటీ రోడ్డులో ఉన్న బీరన్న ఆలయంలో తొలి ఏకాదశి సందర్భంగా కురుమలు బోనాల పండుగ జరుపుకున్నారు. మధ్యాహ్నం స్థానిక కురుమ మహిళలు నెత్తిన బోనాలు ఎత్తుకొని డప్పుచప్పుళ్ల నడుమ బయల్దేరారు. ఒగ్గు కళాకారులు, పోతరాజుల నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. రాష్ట్ర అటవీశాఖ, పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ బోనం ఎత్తారు. ఆమె మాట్లాడుతూ మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడి ముందుతరాలకు అందించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఒగ్గు కళాకారులు గొర్రెపిల్లను గావు పట్టారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్‌రామ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, కార్పొరేటర్లు గుండేటి నరేంద్రకుమార్, మాజీ కార్పొరేటర్ ఓని భాస్కర్, ఓసిటీ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, శ్రీబీరన్నస్వామి దేవస్థానం గౌరవ అధ్యక్షుడు కంచ సారయ్య, అధ్యక్షుడు కంచ సంపత్, ఉపాధ్యక్షుడు గౌడ నర్సింగం, కార్యదర్శి కంచ సంపత్, సహాయ కార్యదర్శి కంచ రవి, కోశాధికారి అల్లె రామ్మూర్తి, కార్యవర్గ సభ్యులు కంచ రమేశ్, అల్లె సంపత్, కంచ రఘుపతి, కంచ చంద్రమౌళి, దయ్యాల ప్రభాకర్, గౌడ మల్లేశం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మండలాల్లో..

నర్సంపేట రూరల్/చెన్నారావుపేట: తొలి ఏకాదశి సందర్భంగా కురుమలు బీరన్న బోనాల పండుగ బుధవారం మండలాల్లో ఘనంగా జరుపుకున్నారు. నర్సంపేట, చెన్నారావుపేట మండలాల్లోని గ్రామాల్లో కురుమ మహిళలు నెత్తిన బోనాలు పెట్టుకొని, డప్పుచప్పుళ్ల నడుమ బీరన్న ఆలయాలకు బయల్దేరారు. గుడికి చేరుకొని చుట్టూ ప్రదక్షిణలు చేశారు. బీరన్నకు నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించారు. చెన్నారావుపేటలో కులపెద్దలు కుండె కట్టయ్య, రవి, సురేశ్, పోషాలు, కుమారస్వామి, డోలు వాయిద్య బృందం మంగ జగన్, రాజ్‌కుమార్, రవితేజ, సిద్దు పాల్గొన్నారు.

బోనంతో గొర్రెపిల్ల పైనుంచి దాటుతున్న మహిళ

ఓ సిటీలోని బీరన్న ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

బోనాలతో కురుమ మహిళలు

చెన్నారావుపేట: బోనాలతో బీరన్న గుడికి వెళ్తున్న మహిళలు

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ శారదను సన్మానిస్తున్న కార్పొరేటర్ పోశాల పద్మ

మహిళా కమిషన్ చైర్మన్‌ను కలిసిన కార్పొరేటర్

కరీమాబాద్, జూలై 17: తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నేరెళ్ల శారదను కార్పొరేటర్ పోశాల పద్మ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మహిళల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. పోశాల స్వామి పాల్గొన్నారు.

అడ్వకేట్‌కు సన్మానం

గిర్మాజీపేట, జూలై 17 : అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా బుధవారం పంజాబ్ నేషనల్‌బ్యాంక్ గల్లీలో అడ్వకేట్ పద్మా అరవింద్‌ను భారతి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ఆడెపు రా జేంద్రప్రసాద్ శాలువా కప్పి సత్కరించారు. ఆయన మాట్లాడుతూ ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా అందరికీ సమన్యాయం చేకూర్చే వృత్తి న్యాయవాద వృత్తి అన్నారు. ట్రస్ట్ ఆర్గనైజర్ శ్రవణ్, సామ్రాట్, బిందు పాల్గొన్నారు.

యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక

ఖానాపురం, జూలై 17 : మండలంలోని ధర్మరావుపేట యాదవ సంఘం నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాజబోయిన ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా లెంకలపల్లి రవియాదవ్, ఉపాధ్యక్షుడిగా కన్నెబోయిన చిరంజీవి, కోశాధికారిగా బండి రాజు, సహాయ కార్యదర్శిగా బాషబోయిన అశోక్, పెద్దగొల్లగా మామిండ్ల సాయిలుయాదవ్, సారిగొల్లగా లెంకలపల్లి మల్లయ్యయాదవ్, ముఖ్యసలహాదారులుగా కన్నెబోయిన వీరయ్య, ఊడుగుల వీరమల్లు, బండి వెంకన్న, మామిండ్ల వీరస్వామి, బైకాని సాంబరాజు, చిలికాని కొమురయ్య, బైరగుని కొమురయ్యను ఎన్నుకున్నారు.

గురుపౌర్ణమి ఉత్సవాలను విజయవంతం చేయాలి

కాశీబుగ్గ, జూలై 17: గ్రేటర్ వరంగల్‌లోని 3వ డివిజన్ ఆరెపల్లి శివారులోని శివానంద గురుకల్చరల్ ట్రస్ట్ సప్తధామంలో గురుపౌర్ణమి ఉత్సవాలను విజయవంతం చేయాలని మేనేజింగ్ ట్రస్టీ త్రిపురనేని గోపీచంద్ తెలిపారు. బుధవారం సప్తధామంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేయనున్నట్లు వివరించారు. దేశ విదేశాలకు చెందిన భక్తులు వస్తారని తెలిపారు. మహాప్రసాదం, భోజనం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. బండారు సాయినారాయణ, గందే ఉమాశంకర్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

సంగెం, జూలై 17: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి ఉదయ్‌రాజ్ అన్నారు. మండలంలోని చింతలపల్లిలో బుధవారం వైద్యశిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు వైద్యపరీక్షలు చేసి మందులు అందజేశారు. వైద్యాధికారి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. డాక్టర్ శివరాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318953

వ్యవసాయ భూమి అమ్మబడును

★12ఎ॥ తరి పొలము, 10ఎ॥ రాగడి, వీటికి నీటి సౌకర్యం కలదు. ముస్త్యాలపల్లి గ్రామం, నడికూడ మం॥, హనుమకొండ జిల్లా. ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-323325

PLOT FOR SALE
★1089 గజముల ప్లాట్, సర్వే నెం. 187, L.R.S. కూడా కట్టబడినది. దర్గా గ్రామం, కాజీపేట మండలం, ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-323326

CHANGE OF NAME
I, RAGI VANI (New Name) W/o RAGI SHASHIDHAR and D/o GUGGILLA RAVINDER, previously called GUGGILLA VANI (Old Name), Residing at H.No. 2-7-1352/6/1, Vijaypal Colony, Waddepalli, Hanamkonda, Hanumakonda District. T.S. India and solemnly declare.

OLD AGE HOME
★ఒంటేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ఎస్సై శ్రీనివాస్ కుటుంబానికి అండగా ఉంటాం

మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, తాటి వెంకటేశ్వర్లు

నల్లబెల్లి, జూలై 17: పోలీస్ ఉన్నతాధికారుల వేధింపులకు బలైన అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, తాటి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని నారక్కపేటలో బుధవారం ఎస్సై శ్రీనివాస్ దశదిన కర్మ కార్యక్రమంలో నర్సంపేట, అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యేలు పెద్దితోపాటు తాటి వెంకటేశ్వర్లు హాజరై ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ దళితుడనే అక్కసుతో ఎస్సై శ్రీనివాస్‌ను సీఐ జితేందర్‌రెడ్డి సిబ్బందితో కలిసి వేధింపులకు గురిచేయడం వల్లే ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. అతడి మృతికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఎస్సై కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, ప్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు పాల్గొన్నారు.

శ్రీనివాస్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, తాటి వెంకటేశ్వర్లు

దళిత అధికారులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దు

దళిత ఉద్యోగులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దని ప్రముఖ న్యాయవాది కలకోటి మహేందర్ అన్నారు. మండలంలోని నారక్కపేటలో జరిగిన ఎస్సై శ్రీనివాస్‌యాది సభలో ఆయన మృతుడి చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరమార్శించారు. ఏబీఎస్ నాయకులు చుంచు రాజేందర్, మాదాసి సురేశ్, కొమ్ముల కరుణాకర్, బొతు రాధ, మాడుగుల రజిత, గుండాల సునీత పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా బాలిక మృతి

పర్వతగిరి, జూలై 17: మండలంలోని దేవీలాల్ తండాకు చెందిన బాలిక అనుమానస్పదంగా మృతిచెందింది. ఎస్సై జీ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. కల్లెడ ఆర్డీఎఫ్ కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న గుగులోత్ ఐశ్వర్య(16) ఈనెల 16న కాలేజీకి వెళ్లి మధ్యాహ్నం ఇంటికి వచ్చి, పనికి వెళ్లిన కుటుంబ సభ్యులు సాయంత్రం 6గంటలకు ఇంటికి వచ్చి చూసేసరికి మంచంపై పడుకుని ఉంది. మెడకు ఉరేసుకున్నట్లు, పక్కన ముడిలు వేసిన చీర పడి ఉంది. వెంటనే పర్వతగిరిలోని ఆర్ఎంపీ వద్దకు తీసుకెళ్లగా అప్పకే చనిపోయినట్లుగా చెప్పాడు. ఆమె మరణానికి రోళ్లకలల్‌కు చెందిన మూడు ఛత్రపతి కారణమని అనుమానిస్తూ తండ్రి మాన్య ఫిర్యాదు చేశాడు. ఛత్రపతికి ఐశ్వర్యకు ఇటీవల ఎంగేజ్‌మెంట్ అయిందని, ఆమెను రోజూ కాలేజీకి తీసుకెళ్లేవాడని ఫిర్యాదులో పేర్కొన్నాడు. కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వెన్ను నొప్పి భరించలేక..

ఉరేసుకుని బాలిక ఆత్మహత్య

గీసుగొండ మండలం దస్రుతండాలో ఘటన

ఖిలావరంగల్, జూలై 17: వెన్నెముక నొప్పి భరించలేక ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాల క్వార్టర్స్‌లో జరిగింది. మామునూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గీసుగొండ మండలం దస్రుతండాకు చెందిన కిశోర్, కవిత దంపతులు బొల్లికుంటలోని వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో కూలీలుగా పనిచేస్తున్నారు. వీరి కూతురు కేలోతు నందిని(17) ఐనవోలు కేజీబీవీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. కొద్ది రోజులుగా ఆమె వెన్నెముక నొప్పితో చికిత్స పొందుతోంది. అయినా నయం కాకపోవడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. తండ్రి ఫిర్యాదు మేరకు ఎంజీఎం మార్చురీలో పోస్ట్ మార్టం నిర్వహించి మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

ఆలయాల్లో తొలి ఏకాదశి పూజలు

గిర్మాజీపేట, జూలై 17: తొలిఏకాదశి సందర్భంగా వరంగల్ బట్టలబజార్ బాలానగర్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం బుధవారం భక్తుల గోవిందనామస్మరణతో మార్మోగింది. భక్తులు అధిక సంఖ్యలో తరలిరాగా, ఈవో ఎలపాటి రత్నాకర్‌రెడ్డి పర్యవేక్షణలో అర్చకులు శ్రీధరాచార్యులు, శేషాచార్యులు స్వామి వారికి 108 లీటర్ల పాలతో నవరస కలశాభిషేకం చేశారు. సాయంత్రం లక్ష పుష్పార్చన వేంకటేశ్వర సేవాసమితి-1, స్నపనసేవాసమితి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీమద్ భగవద్గీత 18 అధ్యాయాలు పారాయణం చేశారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త పరాశరం శ్రీనివాసాచార్యులు, అర్చకులు వెంకటాచార్యులు, ఆలయ సిబ్బంది సాంబయ్య, రాధమ్మ, విజయమ్మ, వెంకటేశ్వర సేవాసమితి-1 అధ్యక్షుడు గందె గోవిందరాజులు, సేవాసమితి సభ్యులు యాద నర్సింహరావు, తంగెళ్లపల్లి వెంకటేశ్వర్లు, రవ్వ కృష్ణమూర్తి, కొండూరు జ్ఞానేశ్వర్, యాద వెంకటేశ్వర్లు, గందె విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

సన్నూరు ఆలయంలో..

రాయపర్తి: మండలంలోని వెంకటేశ్వరపల్లిలో ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం తొలి ఏకాదశి సందర్భంగా ఆలయ ఈవో కలకోట వేణుగోపాలచారి, ఆలయ ధర్మకర్తల మండలి, పూజారులు ఆరుట్ల రంగాచార్యులు, వెంకట రామకృష్ణమాచార్యులు, వెంకట రమణాచార్యుల సారథ్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల సమక్షంలో శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీవారికి నవ కలశ అభిషేకాలు, సహస్ర నామార్చనలు చేశారు. శ్రీనివాసుడు భక్తులకు నిజరూప దర్శనం ఇచ్చి యోగ నిద్రలోకి జారుకున్నారు. సన్నూరు ఆలయంలో ప్రత్యేక పూజల నేపథ్యంలో ఆలయ పరిసరాలు గోవింద నామస్మరణలతో మార్మోగాయి.

పురాతన బావిలో పూజలు

కాశీబుగ్గ: తొలిఏకాదశి సందర్భంగా కాశీబుగ్గలోని కాశీవిశ్వేశ్వరస్వామి రంగనాథస్వామి దేవాలయ పరిధిలోని పురాతన బావి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్ ప్రత్యేక పూజలు చేసి పంచామృతాలతో అభిషేకం చేశారు. స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బట్టలబజార్‌లోని వేంకటేశ్వరస్వామికి పాలాభిషేకం చేస్తున్న అర్చకులు

కాశీబుగ్గ: పురాతన బావిలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ నరేంద్రకుమార్

రుణమాఫీ లబ్ధిదారులు 22,061

ఖిలావరంగల్, జూలై 17: వరంగల్ జిల్లాలో 22,062 మంది రుణమాఫీ లబ్ధిదారులు ఉన్నట్లు కలెక్టర్ సత్యశారద ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 13 మండలాల్లో రైతురుణ ఖాతాల్లో గురువారం సాయం త్రం 4గంటల్లోగా రూ.లక్ష వరకు సొమ్ము జమ అవుతుందని పేర్కొన్నారు. రైతు వేదికల వద్ద మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రైతులతో సంబురాలు జరుపుతారని పేర్కొన్నారు. ఖిలావరంగల్ మండలం బొల్లికుంట రైతువేదిక వద్ద మంత్రి కొండా సురేఖ, నర్సంపేటలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, వర్ధన్నపేటలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొంటారని వివరించారు.

రోడ్డు నిర్మాణం చేపట్టాలి

చెన్నారావుపేట, జూలై 17: వర్షాలకు అమినాబాద్ పరిధిలోని మామిండ్లపల్లి కాలనీ రోడ్డు బురదమయంగా మారడంతో కాలనీవాసులు బుధవారం నిరసన తెలిపారు. అధికారులకు పలుమార్లు తెలిపినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

నర్సంపేట/వర్ధన్నపేట, జూలై 17: జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టీయూడబ్ల్యూజే-143 సంఘం కృషి చేస్తోందని రాష్ట్ర నాయకుడు, జిల్లా స్క్రీనింగ్ కమిటీ కన్వీనర్ బీఆర్ లెనిన్ తెలిపారు. సంఘం సభ్యత్వ నమోదును బుధవారం నర్సంపేట, వర్ధన్నపేటలో ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో జర్నలిస్టులను ఆదుకున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం యూనియన్ ముందుండి పనిచేస్తోందని తెలిపారు. జిల్లా కన్వీనర్ కక్కెర్ల అనిల్‌కుమార్ కోకన్వీనర్ తుమ్మ శ్రీధర్‌రెడ్డి, ఉగ్గిడి శివుడు, రడం శ్రీనివాస్, గొడిశాల సదానందం పాల్గొన్నారు.

సుందరం హోమ్
నమోదిత కార్యాలయం: నెం. 21, పటుల్లాస్ రోడ్, చెన్నై-600 002.
కార్పొరేట్ కార్యాలయం: సుందరం టవర్స్, నెం. 46, వైట్స్ రోడ్, చెన్నై-600 014.
శాఖ కార్యాలయం: 1వ అంతస్తు, ''కందకట్ల గేట్‌వే'', కెయుసి క్రాస్ రోడ్, నయీమ్‌నగర్, హన్మకొండ, వరంగల్-506009, ఫోన్ నెం. 0870-2441244.

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1) మరియు అనుబంధం IVతో చదువబడే సెక్షన్ 13(4) క్రింద జారీ చేయబడినది

సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI) యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతకు డిమాండ్ నోటీసులు జారీచేసి, సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా డిమాండ్ నోటీసులలో తెలిపిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిందిగా కోరుతున్నారు. రుణగ్రహీత(లు) బకాయి మొత్తాన్ని పూర్తిగా తిరిగి చెల్లించుటలో విఫలం కావడం చేత, SARFAESI యాక్ట్‌లోని రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి అధీకృత అధికారి దిగువ వివరించబడిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లో సబ్-సెక్షన్ (8) నిబంధన గమనించవలసిందిగా రుణగ్రహీతకు తెలియజేయడమైనది. సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు వాస్తవ చెల్లింపు తేదీ వరకు తదుపరి వడ్డీ, వ్యయం మరియు ఇతర చార్జీలు మొ.గు ఏవైనా వాటితోపాటు దిగువ తెలిపిన మొత్తం కొరకు సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

క్ర. సం.	ఫైల్ నం.లు	రుణగ్రహీత & సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు/ ప్రచురణ తేది	నోటీసు మొత్తం	స్వాధీనత తేది	మొత్తం బకాయి
1	64100775	శ్రీ మల్లయ్య నల్లబీమ్ (రుణగ్రహీత), ఇం.నెం.4-6-39, కుమార్‌పల్ల